క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: లచ్చపేటకు చెందిన మాజీ కౌన్సిలర్, మేజర్ పంచాయతీల సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కూరపాటి బంగారయ్య తల్లి నాగమ్మ మరణించడంతో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మనోహర్‌రావు తదితరులు పరామర్శించారు.

మాలమహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నరేశ్



దుబ్బాక: మాలమహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా కాల్వ నరేశ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ మాలల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడతానన్నారు. తనకు బాధ్యతలు అప్పగించి సుధాకర్, శ్రీరాములు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయండి: ఏబీవీపీ



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

దుబ్బాకటౌన్: పెండింగ్‌లో ఉన్న రూ.8,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి శ్రేల జశ్వంత్ డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. హాస్టళ్లలో 106 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం దారుణమని వాపోయారు. నాయకులు అఖిల్, శశాంక్, వివేక్, సాత్విక్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి మిత్రులు చేయూత నిచ్చారు. 1991–92 బ్యాచ్‌కు చెందిన మిత్రుడు జమాలుద్దీన్ ఇటీవల మృతి చెందగా ఆయన స్నేహితులు శుక్రవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కనకయ్య, అమీర్ అలీ, రమేశ్, రాజేశ్వర్, రామచంద్రం, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ విభాగ కన్వీనర్‌గా దినేశ్



నియామక పత్రం అందుకుంటున్న దినేశ్

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని శ్రీరాములపల్లికి చెందిన మరాఠి దినేశ్ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ విభాగ కన్వీనర్‌గా నియామకమయ్యారు. పీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ శుక్రవారం నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలుస్తానన్నారు. తన నియామకం కోసం కృషి చేసిన ఏఐసీసీ మెంబర్ కోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు.

హరీశ్‌రావుపై అసత్య ఆరోపణలు తగవు

జిన్నారం (పటాన్‌చెరు): మాజీ మంత్రి హరీశ్‌రావుపై అసత్య ఆరోపణలు చేయడం తగదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గుమ్మడిదల మున్సిపాలిటీలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ పోరాటంలో హరీశ్‌రావు పాత్ర మరువలేనిదన్నారు. ఆయనపై తప్పుడు ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.

వినాయకునికి వీడ్కోలు



కోమటిచెరువులో గణపయ్య నిమజ్జనం

గణనాథుని నిమజ్జన శోభాయాత్రలు ఘనంగా జరిగాయి. వినాయక నవరాత్రులలో భాగంగా ఆలయాలు, వివిధ మండపాలలో ప్రతిష్ఠించిన గణేశుడికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు ముగియడంతో భక్తి శ్రద్ధలతో.. మేళతాళాల నడుమ స్వామివారిని ఊరేగించి కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.



కొమురవెల్లి(సిద్దిపేట): మల్లన్న ఆలయం నుంచి వినాయకుడని శోభాయాత్ర



చేర్యాలలో తన చిన్న వాహనంపై బుల్లి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న బాలుడు



చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్‌లో నిమజ్జనానికి తీసుకువెళ్తున్న చిన్నారులు



హుస్నాబాద్: గణనాథునికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తదితరులు



సిద్దిపేటజోన్: రూ.51,116కు లడ్డూ సొంతం చేసుకున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమాం



కోమటిచెరువులో గణనాథులను నిమజ్జనం చేస్తున్న మహిళ, యువకులు



హుస్నాబాద్: ఎల్లమ్మ చెరువులో వినాయకుని నిమజ్జనం



సిద్దిపేట లోని గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ ఆలయంలో నిమజ్జనం

ఆలయం మూసివేత

హుస్నాబాద్‌రూరల్: చంద్ర గ్రహణం సందర్భంగా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయం ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు మూసివేస్తున్నట్టు ఈఓ కిషన్‌రావు శుక్రవారం తెలిపారు. తిరిగి సోమవారం తెరవనున్నట్టు చెప్పారు. భక్తులు సోమవారం తరలివచ్చి స్వామిని దర్శించుకోవాలని కోరారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీటీడీ జిల్లా ఉపన్యాసకుడు రాంరెడ్డి అన్నారు. చిలప్‌చెడ్ మండలం ఫైజాబాద్‌లోని హనుమాన్ ఆలయంలో శుక్రవారం గోపూజ, వరలక్ష్మీపూజ, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో అర్చకుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు ప్రజలకు వరం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్

గజ్వేల్‌రూరల్: పలు రకాల వస్తువులు, సేవలపై జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి ప్రజలకు వరం లాంటిదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్ అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీఎస్టీ తగ్గిస్తున్నట్లు ప్రకటించడంపై గజ్వేల్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రభుత్వానికి సుమారు రూ.40 వేల కోట్ల మేర ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల మేలు కోసం సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, భాస్కర్, మనోహర్‌యాదవ్, అశోక్‌గౌడ్, సత్తయ్య, మల్లేశం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

మద్దూరు(హుస్నాబాద్): కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేశ్‌గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉదయ్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, అజయ్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల పత్రాలు వెంట ఉంచుకోవాలి

ఎస్‌ఐ మధుకర్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్‌ఐ మధుకర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం తూప్రాన్-నర్సాపూర్ హైవేపై వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు అతిక్రమించిన వాహనాదారులకు జరిమాన విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని, కారులో ప్రయాణిస్తున్న వారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని ఎస్‌ఐ సూచించారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా సాగుదాం

రాష్ట్ర ఆర్యవైశ్య నేత శంకర్



మాట్లాడుతున్న శంకర్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదవారికి చేయూతనిచ్చి వారిని ఉన్నత స్థాయికి చేర్చాలని సూచించారు. మనకున్న సంపద, తెలివితేటలను పేదల శ్రేయస్సు కోసం వినియోగించాలన్నారు. ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట అధ్యక్షుడు గంప శ్రీనివాస్, నేతలు అయిత కిషోర్, యాసాల వెంకట లింగం, గరిపెల్లి సిద్దేశ్వర్, మాంకాల లింగమూర్తి ఆధ్వర్యంలో ఆ అసోషియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా గెజిటెడ్ హెచ్‌ఎం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా విఠల్, కోశాధికారిగా అడ్వకేట్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా జగదీశ్వర్, శివ, అడ్వకేట్ కొమరవెల్లి మహేశ్, శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీకాంత్, సతీశ్‌కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. వైకుంఠం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



బురదమయంగా మారిన గోనెపల్లి- పాలమాకుల రోడ్డు

అడుగేస్తే.. అంతే సంగతి!

దశాబ్దాల కాలంగా బీటీ రోడ్డు కోసం ఎదురు చూస్తున్న రెండు గ్రామాల ప్రజల ఆకాంక్ష నెరవేరడం లేదు. మండల పరిధిలోని గోనెపల్లి నుంచి పాలమాకుల వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. అడుగేస్తే జారి పడుతున్నారు. ఇక వాహనాల పరిస్థితి చెప్పనక్కరలేదు. వర్షాకాలంలో రోడ్డంతా బురదగా మారి ఆ రెండు గ్రామాల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. బీటీ రోడ్డు వేయాలని వేడుకొంటున్నారు. – చిన్నకోడూరు(సిద్దిపేట)

టీటీడీ మండపంలో చేనేత స్టాల్



చేనేత వస్త్రాలు తిలకిస్తున్న సందర్శకులు

సిద్దిపేటజోన్: స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఉషోదయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మేళాలో పోచంపల్లి, గద్వాల్, మంగళగిరి చేనేతలతోపాటు కొండపల్లి బొమ్మలు, వివిధ రకాల చీరలు, కళాత్మక ఆభరణాలు అందుబాటులో ఉంచారు.

రోడ్డును కమ్మేశాయి !



చంద్లాపూర్ శివారులో రోడ్డును కమ్మేసిన ముళ్ల పొదలు

చిన్నకోడూరు(సిద్దిపేట): సిద్దిపేట- సిరిసిల్ల రహదారి నుంచి బీ ఫార్మసీ కళాశాల మీదుగా చంద్లాపూర్ వెళ్లే బీటీ రోడ్డుకు రెండువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు రోడ్డును కమ్మేశాయి. దీంతో వాహనదారులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఉపాధ్యాయుడే సమాజానికి మార్గదర్శి

జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం టీచర్స్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పూల మాలలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. టీచర్స్ డే ప్రాముఖ్యతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. అదేవిధంగా చేర్యాలలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పలువురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు, సమాజానికి ఉపాధ్యాయులే మార్గదర్శులని కొనియాడారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉపాధ్యాయులను సన్మానించిన యాదవ ఎంప్లాయీస్ సొసైటీ సభ్యులు



చేర్యాల(సిద్దిపేట): ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు



మిరుదొడ్డి(దుబ్బాక): అల్వాలలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు



సిద్దిపేటజోన్: టీటీసీ భవన్‌లో పదోన్నతి పొందిన హెచ్‌ఎంలకు సన్మానం

నేడు ఉత్తమ గురువులకు సన్మానం



వరలక్ష్మి



కృష్ణారెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి



జయప్రకాశ్‌రెడ్డి



ఉమారాణి



వెంకట్రామిరెడ్డి



విజయరేఖ

వర్గల్(గజ్వేల్)/కొండపాక(గజ్వేల్)/జగదేవ్‌పూర్(గజ్వేల్)/గజ్వేల్‌రూరల్: ఉత్తమ ఉపాధ్యాయులు శనివారం సన్మానం పొందనున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కొందరు ఎంపికైన విషయం తెలిసిందే. అందులో భాగంగా వర్గల్ కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంగ్లిష్ టీచర్ ఎల్.వరలక్ష్మి, చౌదరిపల్లి జెడ్పీహైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ టీచర్ పి.కృష్ణారెడ్డి ఎంపికయ్యారు. వారికి సిద్దిపేటలో అవార్డులు అందజేయనున్నారు. అలాగే కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి హైస్కూల్లో గెజిటెడ్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, సిర్సనగండ్ల ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న జయప్రకాశ్‌రెడ్డి, మర్పడ్గ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఉమారాణి ఎంపికయ్యారు. జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి ఎంపికైనట్లు ఎంఈఓ మాధవరెడ్డి తెలిపారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.విజయరేఖ ఎంపికైనట్లు ఎంఈఓ కృష్ణ తెలిపారు. ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు.